TELANGANA RISING 2047


RNI.No. TELTEL/2010/32434

# అన్వేషనేత్రం

ఎడిటర్ : గోళ్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 57 | గురువారం 25 జూన్ 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## ఇరాన్‌కు రండి..

2 లో..

### ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వానం..

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వానం అందింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. వచ్చే నెలలో ఖమేనీ అంత్యక్రియలు ఘనంగా జరగబోతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఆహ్వానించారుజులై 5 నుంచి 9వ తేదీ వరకు ఖమేనీ అంత్యక్రియలను ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. మొదట టెహ్రాన్, ఖోమ్ పట్టణాల్లో అంతిమ సంస్కారాలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించనున్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వం

- ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు
- గత బీఆర్ఎస్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారు
- ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా
- మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు
- ఆ నలుగురివి మాయమాటలు.. ప్రజలు నమ్మొద్దు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

2 లో..

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు(బుధవారం) వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాలలోనే కుంగిపోయిందని భట్టి విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తోందన్నారు. తండ్రి, కొడుకు, అల్లుడు, కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారని.. ప్రజలు నమ్మవద్దన్నారు.



## నాలుగు నెలల కనిష్ఠానికి చమురు ధరలు

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారడంతో అంతర్జాతీయంగా చమురు ధరలు దిగొస్తున్నాయి. బ్రెంట్ క్రూడ్ ధర నాలుగు నెలల కనిష్ఠానికి పడిపోయింది. అమెరికా డాలర్ విలువతో పాటు చమురు ఉత్పత్తి, రవాణా పెరుగుతున్న నేపథ్యంలో చమురు గిరాకీ తగ్గింది. దీంతో ధరలు పతనమవుతున్నాయి.

### రేవంత్‌రెడ్డి రెగ్యులర్

## సీఎం కాదు... కేటీఆర్ సెటైర్లు



రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) సెటైర్లు వేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. ఈరోజు (బుధవారం) సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

వార్త 2లో



## ఐటి కారిడార్‌లో 5 ఎకరాల భూమికి హైడ్రా ఫెన్సింగ్..

రూ. వేయి కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ విలేజ్‌లోని ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా మంగళవారం కాపాడింది.






## కుప్పకూలిన వేర్‌హౌస్..

పశ్చిమ బెంగాల్‌లో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న వేర్‌హౌస్ కుప్పకూలిన ఘటనలో డజన్ల కొద్దీ వర్కర్లు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఇద్దరు వర్కర్లు చనిపోయినట్లు తెలుస్తోంది. కోల్‌కతా లోని తరతలలో బుధవారం మధ్యాహ్నం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. దాదాపు 50 మందిదాకా వర్కర్లు బుధవారం వేర్‌హౌస్‌లో పని చేస్తున్నారు.

### డ్రగ్స్‌కు వ్యతిరేకంగా

## ఒలింపిక్ రన్ నిర్వహిస్తున్నాం



డ్రగ్స్ నిషేధానికి ప్రతి జూన్ 23వ తేదీన ఒలింపిక్ డేను నిర్వహిస్తున్నామని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. నశాముక్త భారత్ కింద మళ్లీ ఈ ర్యాలీ చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈరోజు (బుధవారం) సిద్దిపేట పట్టణంలో డిగ్రీ కళాశాల మైదానంలో ఒలింపిక్ రన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ రన్‌లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ ఒలింపిక్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. యోగాతో ఆరోగ్యంగా ఉంటారని వివరించారు.

## ఇరాన్‌పై అమెరికా యుద్ధం..సెనేట్ కీలక తీర్మానం

హైదరాబాద్:

ఇరాన్‌పై అమెరికా సైనిక చర్యను నిలిపివేయాలని కోరుతూ అమెరికా సెనేట్ కీలక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ తీర్మానం 50-48 ఓట్ల తేడాతో ఆమోదం పొందింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా సైనిక చర్యలు చేపట్టకుండా నియంత్రించడమే ఈ తీర్మానం ప్రధాన ఉద్దేశంగా పేర్కొనబడింది. ఈ నెల ప్రారంభంలో యుఎస్ ప్రతినిధుల సభ ఆమోదించిన యుద్ధ అధికారాల తీర్మానానికి తాజాగా సెనేట్ కూడా మద్దతు తెలిపింది. ట్రంప్‌కు చెందిన రిపబ్లికన్ పార్టీకి చెందిన నలుగురు సెనేటర్లు తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. ఒక డెమోక్రాట్ సభ్యుడు మినహా మిగిలిన వారంతా తీర్మానానికి మద్దతు తెలిపారు. మరో ఇద్దరు రిపబ్లికన్ సెనేటర్లు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. యుద్ధ క్షేత్రం నుండి అమెరికా సైనిక బలగాలను ఉపసంహరించుకోవాలని అధ్యక్షుడిని ఆదేశిస్తూ కాంగ్రెస్ ఉభయ సభలు ఒక తీర్మానాన్ని ఆమోదించడం ఇదే మొదటిసారి.



# ఇరాన్‌కు రండి..

## ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వానం..

అన్వేషనేత్రం ప్రతినిధి

ఇరాన్ మాజీ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలకు హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీకి ఆహ్వానం అందింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అమెరికా-ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఖమేనీ మరణించిన సంగతి తెలిసిందే. వచ్చే నెలలో ఖమేనీ అంత్యక్రియలు ఘనంగా జరగబోతున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ప్రధాని మోదీని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ఆహ్వానించారుజులై 5 నుంచి 9వ తేదీ వరకు ఖమేనీ అంత్యక్రియలను ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనుంది. మొదట టెహ్రాన్, ఖోమ్ పట్టణాల్లో అంతిమ సంస్కారాలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అనంతరం ఖమేనీ స్వస్థలమైన మషాద్‌లో ఖననం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ దేశాల నాయకులను, ప్రతినిధి బృందాలను ఇరాన్ ఆహ్వానిస్తోంది. కాగా, ఇరాన్ నుంచి వచ్చిన ఆహ్వానంపై భారత ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. ప్రధాని మోదీ స్వయంగా హాజరవుతారా లేదా భారత తరఫున ప్రత్యేక ప్రతినిధిని పంపుతారా అనే అంశంపై దౌత్య వర్గాల్లో చర్చ జరుగుతోంది. భారత్-ఇరాన్ మధ్య ఇంధనం, వాణిజ్యం, ప్రాంతీయ భద్రత, చాబహార్ నౌకాశ్రయం వంటి కీలక అంశాల్లో సహకారం కొనసాగుతోంది.

# నాలుగు నెలల కనిష్ఠానికి చమురు ధరలు

అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు చల్లారడంతో అంతర్జాతీయంగా చమురు ధరలు దిగొస్తున్నాయి. బ్రెంట్ క్రూడ్ ధర నాలుగు నెలల కనిష్ఠానికి పడిపోయింది. అమెరికా డాలర్ విలువతో పాటు చమురు ఉత్పత్తి, రవాణా పెరుగుతున్న నేపథ్యంలో చమురు గిరాకీ తగ్గింది. దీంతో ధరలు పతనమవుతున్నాయి.

### పెట్రో ధరలు తగ్గుతాయా?

ఇదిలా ఉండగా.. అంతర్జాతీయ మార్కెట్‌లో బుధవారం ముడి చమురు ధరలు భారీగా పతనమయ్యాయి. బ్రెంట్ క్రూడ్ (దీతీవత్ జతీబవవ రాఱశ్రీ) బ్యారెల్ ధర నాలుగు నెలల కనిష్ఠానికి తగ్గి ఇవాళ 72.24 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. హోర్ముజ్ జలసంధి మీదుగా నౌకల రాకపోకలు మొదలవడం, ఇరాన్ చమురుకు అమెరికా ఆంక్షల మినహాయింపుల వంటి కారణాలతో మార్కెట్‌లో చమురు లభ్యత పెరిగింది. దీంతో వీటి ధరలు దిగొస్తున్నాయి. ఫలితంగా భారత్‌పై దిగుమతుల భారం తగ్గుతోంది. మరోవైపు, రూపాయి విలువ పుంజుకోవడంతో పాటు ద్రవ్యోల్బణ భయాలు వీడే అవకాశం కనిపిస్తోంది. అయితే, ఈ పరిణామాలతో సామాన్య వినియోగదారులకు తక్షణ ఊరట ఎంతవరకూ లభించే అవకాశం ఉందనేది చూడాలి.

### కంపెనీలు ప్రజలను దోచుకుంటున్నాయి.. ట్రంప్ ఫైర్

ఈ అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా స్పందించారు. ముడి చమురు ధరలు వేగంగా పడిపోతున్నప్పటికీ, పెట్రోల్ బంకుల వద్ద విక్రయించే ధరలను పెద్ద పెద్ద చమురు కంపెనీలు ఆ స్థాయికి తగ్గించడం లేదని ట్రంప్ మండిపడ్డారు. దీనిపై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. 'ముడి చమురు ధరలు ఇంత వేగంగా పడిపోతున్నా చమురు కంపెనీలు మాత్రం రిటైల్ ధరలను తగ్గించడం లేదు. మరో మాటలో చెప్పాలంటే, వినియోగదారుల నుంచి అధిక ధరలు వసూలు చేస్తూ వారిని నిలువునా దోచుకుంటున్నారు. దీనిపై వెంటనే విచారణ ప్రారంభించాలని నేను అమెరికా న్యాయ శాఖను (ఇూజీ) ఆదేశించాను. ప్రస్తుతం మార్కెట్‌లో కనిపిస్తున్న దానికంటే పెట్రోల్ ధరలు చాలా వేగంగా తగ్గాల్సిందే' అని ప్రెసిడెంట్ ట్రంప్ హెచ్చరించారు.

# కుప్పకూలిన నిర్మాణంలో ఉన్న వేర్‌హౌస్.. శిథిలాల కింద డజన్ల కొద్దీ వర్కర్లు..

కోల్‌కతా, అన్వేషనేత్రం ప్రతినిధి

పశ్చిమ బెంగాల్‌లో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. నిర్మాణంలో ఉన్న వేర్‌హౌస్ కుప్పకూలిన ఘటనలో డజన్ల కొద్దీ వర్కర్లు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఇద్దరు వర్కర్లు చనిపోయినట్లు తెలుస్తోంది. కోల్‌కతాలోని తరతలలో బుధవారం మధ్యాహ్నం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. స్థానికులు చెబుతున్న వివరాల మేరకు.. తరతలలో వేర్‌హౌస్ నిర్మాణం జరుగుతోంది. దాదాపు 50 మందిదాకా వర్కర్లు బుధవారం వేర్‌హౌస్‌లో పని చేస్తున్నారు. మధ్యాహ్నం ఉన్నట్టుండి వేర్‌హౌస్ కుప్పకూలిపోయింది. వర్కర్లు అందరూ శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఇది గమనించిన స్థానిక జనం హుటాహుటిన సహాయక చర్యలు చేపట్టారు. శిథిలాల కింద ఇరుక్కుపోయిన వారిని బయటకు తీసుకువచ్చే ప్రయత్నాలు మొదలెట్టారు. ఇక, సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ టీమ్ సిబ్బంది, సైనికులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. సహాయక చర్యలు చేపట్టారు. ఇప్పటి వరకు 7 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఇద్దరు ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. గ్యాస్ కట్టర్ల సాయంతో వేర్‌హౌస్ బీమ్‌లను కట్ చేసి మిగిలిన వారిని బయటకు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నారు.

# రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదు... కేటీఆర్ సెటైర్లు

ఖమ్మం జిల్లా, అన్వేషనేత్రం ప్రతినిధి

రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (ఖు=) సెటైర్లు వేశారు. కేసీఆర్ మళ్లీ అధికారంలోకి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ గెలిస్తే రాష్ట్రం ఆగమవుతుందని కేసీఆర్ అనాడే చెప్పారని అన్నారు. బీఆర్ఎస్ ఓటమితో రాష్ట్రం నష్టపోయిందని చెప్పుకొచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి 72సార్లు ఢిల్లీ వెళ్లి ఏం సాధించారని ప్రశ్నించారు. ఈరోజు (బుధవారం) సత్తుపల్లిలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏవర్గాన్ని వదిలిపెట్టకుండా కాంగ్రెస్ సర్కార్ వేధిస్తోందని ధ్వజమెత్తారు.సత్తుపల్లి విలేకర్లకు మండల రిపోర్టర్లుగా అక్రిడిటేషన్ జారీ చేసి రేవంత్‌రెడ్డి సర్కార్ అన్యాయం చేసిందని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కల్లూరు మున్సిపాల్టీ బీఆర్ఎస్ గెలిచేదని.. సత్తుపల్లిలో కూడా స్వల్ప ఓట్లతో ఈ స్థానం చేజార్చుకున్నామని తెలిపారు. ఆయా ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే పార్టీ శ్రేణులు పొంగిపోకూడదని.. ఓడితే కృంగిపోకూడదని పేర్కొన్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలు ఎక్కడకు వెళ్లినా దుర్మార్గపు కాంగ్రెస్ పాలన పోవాలని.. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిన తర్వాత కేసీఆర్ హయాంలోని మొదటి పదేళ్లు పునాది రాళ్లు వేసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో మళ్లీ అభివృద్ధి జరగాలంటే కేసీఆర్ రావాలని ప్రజలే అంటున్నారని తెలిపారు. కేసీఆర్ ఓటములు, గెలుపులు చూశారని.. అనాడు తెలుగుదేశం పార్టీలో అన్నగారితో కలిసి నడిచారని ప్రస్తావించారు. అన్నదాతలకు రైతుబంధు పూర్తిగా చేయకుండా వేధిస్తోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడంలోనూ రేవంత్‌రెడ్డి సర్కార్ విఫలమైందని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వం

## ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు

## గత బీఆర్ఎస్ తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారు

## ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా

## మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు

## ఆ నలుగురివి మాయమాటలు.. ప్రజలు నమ్మొద్దు

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం, అన్వేషనేత్రం ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమ ప్రభుత్వమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు(బుధవారం) వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతు ఆశీర్వాద సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు.



ఆనాడు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరమ్మ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు నేటికీ చెక్కుచెదరలేదని గుర్తుచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పది సంవత్సరాలలోనే కుంగిపోయిందని భట్టి విమర్శించారు. కేసీఆర్ చేసిన అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీతో చెల్లిస్తోందన్నారు. తండ్రి, కొడుకు, అల్లుడు, కూతురు మాయమాటలతో రాష్ట్రంలో తిరుగుతున్నారని.. ప్రజలు నమ్మవద్దన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రెండున్నర సంవత్సరాల కాలంలో ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చుతూ వచ్చామని తెలిపారు. కోటి పది లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్నబియ్యం అందిస్తున్నామని ఉపముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య బీమా ఇస్తున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, నిరుపేదలకు 22 వేలకోట్ల రూపాయలతో ఇందిరమ్మ ఇళ్లునిర్మించామని చెప్పారు. రైతు రుణమాఫీ, రైతుభరోసా కింద వేలకోట్ల రూపాయలు చెల్లించామని తెలిపారు. మహిళల ఉచిత బస్సుకు 13వేల కోట్ల రూపాయలు చెల్లించామన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన 'సర్' ప్రమాదకరమైందని అన్నారు. బూత్ లెవల్ ఏజెంట్లు ఓటు హక్కుపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు హక్కు ఎంతో విలువైనదన్నారు. పోలింగ్ సిబ్బందికి సమగ్రమైన సమాచారం అందించాలన్నారు. జూన్ 30వ తేదీన మధిర నియోజకవర్గం చింతకాని మండలం జగన్నాధపురంలో జరిగే రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.


### రైతులను ఆదుకోవడంలో గత ప్రభుత్వం విఫలం: తుమ్మల

రెండున్నర సంవత్సరాల కాలంలో రైతు భరోసాకు 36 వేల కోట్ల రూపాయలు అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిది అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతులు పండించిన వరి, మొక్కజొన్న పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతులకు అవసరమైన ఎరువులను అందించామని చెప్పారు. ఈ నెల 30వ తేదీన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు ఆశీర్వాద సభను విజయవంతం చేయాలన్నారు. రైతులను ఆదుకోవడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాసు నాయక్, రాష్ట్ర కళల సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు నూత సత్యనారాయణ, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గా ప్రసాద్ పాల్గొన్నారు.

# తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే కుట్రలు వెంటనే విరమించాలి: హరీశ్ రావు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తుంగభద్ర జలాల్లో తెలంగాణ హక్కులను తాకట్టు పెట్టే కుట్రలను తక్షణమే విరమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి టి. హరీశ్ రావు స్పష్టం చేశారు. తుంగభద్రపై కర్ణాటక అక్రమ ప్రాజెక్టులను అడ్డుకుని ఆర్డీఎస్, తుమ్మిళ్ల, భీమా ప్రాజెక్టుల ప్రయోజనాలను కాపాడాలని సీఎంకు ఆయన సూచించారు. ఈ మేరకు బుధవారం సీఎం రేవంత్ రెడ్డికి రాసిన లేఖను హరీశ్ రావు విడుదల చేశారు.'సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అతిపెద్ద అన్యాయాల్లో నీళ్ల దోపిడీ ఒకటి. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు రావాల్సిన వాటాను దశాబ్దాల పాటు దోచుకోవడంతో లక్షల ఎకరాలు బీడు భూములుగా మారాయి. ఆ అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం గోదావరి, కృష్ణా జలాలను తెలంగాణ భూములకు మళ్లించి కరవును పారద్రోలి, పాలమూరు వంటి వలసల జిల్లాలను పచ్చని పంటలతో కళకళలాడేలా చేసింది'.'అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ జల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యతను విస్మరించి, రాష్ట్ర ప్రయోజనాలను పక్క రాష్ట్రాల వద్ద తాకట్టు పెట్టే ప్రమాదకరమైన విధానాలను అవలంబిస్తోంది. నదుల అనుసంధానం పేరుతో గోదావరి జలాలను తమ రాష్ట్రానికి మళ్లించే ప్రయత్నం చేస్తున్న ఆంధ్రప్రదేశ్‌కు పూర్తి సహకారం అందిస్తున్న మీరు, ఇప్పుడు తుంగభద్రపై కర్ణాటక ప్రభుత్వం చేపడుతున్న అక్రమ ప్రాజెక్టుల విషయంలో కూడా అదే ద్రోహ బుద్ధితో వ్యవహరిస్తున్నారు'.'పాలమూరు బిడ్డనని చెప్పుకునే మీరు, అదే ప్రాంతంలోని రైతాంగం భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టడం ఎంత వరకు సమంజసం? కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌కు కర్ణాటక నుంచి ఎన్‌వోసీ (చీూజ) తెస్తున్నాం అనే సాకు చెప్పి, తెలంగాణ జల హక్కులను బేరసారాల అంశంగా మార్చారా? తుంగభద్రపై కర్ణాటక నిర్మిస్తున్న కురిడి (2 ఎవీజ), చిక్కాలపర్వి (2.5 ఎవీజ), చిక్కాలమంచి (5 ఎవీజ) బ్రిడ్జ్-కమ్-బరాజ్‌లకు మీ ప్రభుత్వం సమ్మతి తెలిపిందా? 2025 జులై 18న కొడంగల్ లిఫ్ట్‌కు కర్ణాటక ఎన్‌వోసీ ఇవ్వడం వెనుక జరిగిన మతలబు ఏమిటి? ఏడాది కాలంగా కర్ణాటక అక్రమ నిర్మాణాలపై అభ్యంతరం చెప్పలేదంటే పరోక్షంగా వాటికి మీరు అనుమతించినట్లేనా? తెలంగాణ నీటిని కర్ణాటకకు తాకట్టు పెట్టే అధికారం మీకు ఎవరు ఇచ్చారు?''రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) ఎగువన కర్ణాటక చేపడుతున్న కురిడి ఎత్తిపోతల పథకం చిక్కాల పర్వి, చిక్కాలమంచి బ్యారేజీలు పూర్తయితే ఆర్డీఎస్‌కు రావాల్సిన ప్రవాహాలు తీవ్రంగా తగ్గిపోతాయన్న విషయం మీకు తెలియదా? లేక తెలిసే ఇదంతా చేస్తున్నారా? రాయచూర్ జిల్లాలో 2 టీఎంసీల నీటిని తరలించే కురిడి ఎత్తిపోతల పథకాన్ని రూ.85 కోట్లతో కర్ణాటక అక్రమంగా నిర్మిస్తున్నంటే ఎందుకు అడ్డుకోవడం లేదు? ఇప్పటికే ఈ ప్రాజెక్టు ఇన్టేక్ నిర్మాణాలు 60 శాతం వరకు పూర్తి అయితే



మీరు, మీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతున్నదా? ఈ అక్రమ ప్రాజెక్టును వ్యతిరేకిస్తూ కనీసం ఒక్క లేఖ కూడా ఎందుకు రాయలేదు?''సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ), కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (కేఆర్ఎంబీ), తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల అనుమతులు లేకుండానే కర్ణాటక తుంగభద్రపై ఇష్టారాజ్యంగా ప్రాజెక్టులు నిర్మిస్తుంటే మీరు, మీ ప్రభుత్వం ఎందుకు అడ్డుకోవడం లేదు? దీని వెనుక ఉన్న లోపాయికారి ఒప్పందాలు ఏమిటి?'

# డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ఒలింపిక్ రన్ నిర్వహిస్తున్నాం

## ఎంపీ రఘునందన్ రావు

సిద్ధిపేట, అన్వేషనేత్రం ప్రతినిధి

డ్రగ్స్ నిషేధానికి ప్రతి జూన్ 23వ తేదీన ఒలింపిక్ డేను నిర్వహిస్తున్నామని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. నశాముక్త భారత్ కింద మళ్లీ ఈ ర్యాలీ చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈరోజు (బుధవారం) సిద్ధిపేట పట్టణంలో డిగ్రీ కళాశాల మైదానంలో ఒలింపిక్ రన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్ రావు పాల్గొని మాట్లాడారు. ఈ రన్‌లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ ఒలింపిక్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలను ఎండలో ఉంచడానికి తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారని చెప్పుకొచ్చారు. డీ విటమిన్ కోసం ఒక ట్యాబ్‌లెట్ వేస్తున్నారు కానీ ఎండలో మాత్రం ఉంచట్లేదని తెలిపారు. యోగాతో ఆరోగ్యంగా ఉంటారని వివరించారు.

### యోగా చేయడం అలవాటు చేసుకోవాలి..

యోగా చేయడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని ఎంపీ రఘునందన్ రావు పిలుపునిచ్చారు. స్కూల్ యాజమాన్యాలు విద్యార్థులకు యోగా నేర్పించాలని సూచించారు. ఒలింపిక్స్ క్రీడలను తాము చిన్నపుడు చూసేదని.. ఇండియాకి ఎన్ని కప్పులు వచ్చాయో అని తెలుసుకునే వాళ్లమని అన్నారు. ఎప్పుడు కూడా చైనా ఒలింపిక్స్‌లో మొదటగా వచ్చేదని.. మనం మాత్రం కింది స్థానంలో ఉండే వాళ్లమని వెల్లడించారు. నరేంద్రమోదీ ప్రధాని అయిన తర్వాత క్రీడలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు.


### క్రీడలు అలవాటు చేయాలి..

తల్లిదండ్రులు పిల్లలకు క్రీడలు అలవాటు చేయాలని ఎంపీ రఘునందన్ రావు సూచించారు. స్వామి వివేకానంద చెప్పినట్లుగా మన దేశానికి కావాల్సింది భగవద్గీత పుస్తకాలు కాదని.. క్రీడా మైదానాలు కావాలని అన్నారు. మన దేశంలో ఉన్నా క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. సిద్ధిపేటకు ఇంత పెద్ద గ్రౌండ్ ఉండటం చాలా అదృష్టమని.. విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆటలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీ రఘునందన్ రావు పేర్కొన్నారు.

# ఐటి కారిడార్‌లో 5 ఎకరాల భూమికి హైడ్రా ఫెన్సింగ్..

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

రూ. వేయి కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ విలేజ్‌లోని ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా మంగళవారం కాపాడింది. సర్వే నంబరు 42లో మెటల్ చార్మినార్ నుంచి హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌కు వెళ్లే మార్గంలో అత్యంత విలువైన భూమిని కాజేయాలని కొంతమంది ప్రయత్నించారు. అక్కడ రెండు తాత్కాలిక షెడ్డులు వేసి ఒక గదిని కూడా నిర్మించారు. ఐదు ఎకరాల చుట్టూ రేకుల షీట్లతో ప్రహరీ కూడా నిర్మించే క్రమంలో హైడ్రాకు రెవెన్యూ శాఖ నుంచి ఫిర్యాదు అందింది. ఎన్నో ఏళ్లుగా ఈ భూమి తనదిగా చెబుతూ ఎవరినీ అటువైపు రానీయకుండా అడ్డుకుంటున్న పరిస్థితుల్లో శేరిలింగంపల్లి రెవెన్యూ అధికారుల విజ్ఞప్తి మేరకు హైడ్రా రంగంలోకి దిగింది. రెండు తాత్కాలిక షెడ్డులతో పాటు.. నిర్మించిన గదితో పాటు ఫెన్సింగ్‌ను హైడ్రా తొలగించింది. మొత్తం ఆక్రమణలు తొలగించిన తర్వాత ఐదు ఎకరాల ప్రభుత్వ భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది. అలాగే ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది. ఈ భూమి విలువ దాదాపు రూ. వెయ్యికోట్ల వరకూ ఉంటుందని అంచనా.



# తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే మహోత్సవం బోనాల పండుగ

గతంలో ఒకే కార్పోరేషన్ పరిధిలో ఆషాఢ బోనాలు నిర్వహించాం. ఈ యేడు ఆషాఢ బోనాలను మూడు కార్పోరేషన్ల పరిధిలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నాం..!అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి బోనాలను విజయవంతం చేయాలి...!భక్తులకు సౌకర్యాల కల్పనతో ఏ లోటూ రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి...!జూమ్ మీటింగ్ ద్వారా ఎంసిఆర్ హెచ్ఆర్ డిలో నిర్వహిస్తున్న ఆషాఢమాస బోనాల సమన్వయ సమావేశంలో పాల్గొన్న మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు...!బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, మహిళల భక్తి, ప్రజల సామూహిక విశ్వాసాలకు ప్రతీక అన్న మంత్రి...!రాష్ట్రం నలుమూలల నుంచి బోనాల జాతర ఉత్సవాలను చూసేందుకు భక్తుల తరలివచ్చే పరిస్థితుల నేపథ్యంలో రవాణా శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరిన మంత్రికొండా సురేఖగారు...! ఈ ఏడాది బోనాల ఉత్సవాల నిర్వహణకు రూ. 20 కోట్లు కేటాయించినందుకు సీఎం రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపిన మంత్రికొండా సురేఖ గారు...!సీఎం రేవంత్ రెడ్డిగారి నేతృత్వంలో ప్రతి యేడు లాగే ఈ యేడు బోనాల ఉత్సవాలను నిర్వహించాలని అధికారులకు ఆదేశం...!తెలంగాణ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలు, సాంస్కృతిక సంప్రదాయాలు, జానపద వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఆషాఢ మాస బోనాల ఉత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతున్నదని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ గారు తెలిపారు. ప్రస్తుతం లండన్‌లో పర్యటనలో ఉన్న మంత్రి సురేఖ గారు బుధవారం జూమ్ వేదికగా ఎంసిఆర్ హెచ్ఆర్ డిలో నిర్వహించిన బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో పాల్గొని ఏర్పాట్లపై మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఇతర ఉన్నతాధికారులతో నిర్వహించిన బోనాల ఉత్సవాల సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు...! ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎమ్మెల్సీలు బొగ్గారపు దయానంద్, ఎమ్మెల్యేలు నవీన్ యాదవ్, దానం నాగేందర్, డిజిపి సి.వి. ఆనంద్, దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, డైరక్టర్ హనుమంతరావు, హైదరాబాద్



పోలీస్ కమిషనర్ సి.వి. సజ్జనార్, ధార్మిక సలహాదారు గోవింద హరి, ఉన్నతాధికారులు, జీహెచ్ఎంసీ, పోలీసు, విద్యుత్, ఆర్‌డబీ, వాటర్ వర్క్స్, వైద్య ఆరోగ్య, అగ్నిమాపక, ఆర్టీసీ, మెట్రో, పర్యాటక, సమాచార పౌరసంబంధాల శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతిలో బోనాల పండుగకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఈ ఏడాది ఆషాఢ జాతర ఉత్సవాలు జూలై 16 నుంచి ఆగస్టు 13 వరకు హైదరాబాద్, సికింద్రాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని దేవాలయాల్లో నిర్వహించే బోనాల ఉత్సవాలకు సౌకర్యాల కల్పనలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బోనాల ఉత్సవాలకు శ్రీకారం చుట్టే గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయంలో జూలై 16న ప్రారంభమయ్యే ఉత్సవాలు ఆగస్టు 13 వరకు అట్టహాసంగా నిర్వహిస్తామని మంత్రి తెలిపారు. ప్రస్తుతం తాను లండన్ పర్యటనలో వున్నందున ఇక్కడి నుంచే జూమ్ మీటింగ్ ద్వారా అధికారులకు సూచనలివ్వాల్సి వస్తున్నదని అన్నారు...!ఉత్సవాల సందర్భంగా నిర్వహించే ఘటోత్సవాలు, బోనాల సమర్పణ, సాక సమర్పణ, తొట్టెల ఊరేగింపులు, పోతురాజుల వీరంగాలు, రంగం కార్యక్రమాలు, గావుపట్టడం, సాగనంపు వంటి సంప్రదాయ కార్యక్రమాలు తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఈ సంప్రదాయాల పరిరక్షణ కోసం ప్రభుత్వం నిష్టతో కార్యాచరణను అమలు చేస్తున్నదని మంత్రి తెలిపారు...! గత కొన్నేళ్లుగా బోనాల ఉత్సవాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం గణనీయంగా పెరిగిందని మంత్రి పేర్కొన్నారు. ఈ నిధులను ఆలయాల మౌలిక వసతుల మెరుగుదల, భక్తులకు సౌకర్యాల కల్పన, విద్యుత్ దీపాలంకరణలు, పుష్పాలంకరణలు, సీసీ కెమెరాలు, క్యూలైన్లు, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య నిర్వహణ, వైద్య శిబిరాల ఏర్పాట్లకు సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు...!భక్తుల సౌకర్యార్థం దేవాదాయ శాఖ, జీహెచ్ఎంసీ, పోలీస్ శాఖ, విద్యుత్ శాఖ, రోడ్లు-భవనాల శాఖ, వాటర్ వర్క్స్, ఆర్టీసీ, రైల్వే, వైద్య ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖ, పర్యాటక శాఖ, సమాచార పౌరసంబంధాల శాఖలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముఖ్యంగా భారీ రద్దీ ఉండే దేవాలయాల వద్ద ప్రత్యేక ట్రాఫిక్ ప్రణాళికలు, అదనపు బస్సులు, వైద్య బృందాలు, భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. వృద్ధుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణులు, బాలింతల కోసం లాక్టేషన్ రూమ్ లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ ఉచిత బస్సు ద్వారా బోనాల ఉత్సవాలు జరిగే ప్రాంతాలకు రాష్ట్రం నలుమూలల నుంచి తాకిడి వుండే పరిస్థితుల నేపథ్యంలో ఈ దిశగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మంత్రి సురేఖ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని కోరారు...! ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు దేవాదాయశాఖ పై, దేవాలయాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధతో కోట్లాది రూపాయల నిధులు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది బోనాల ఉత్సవాల నిర్వహణకు ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులను కేటాయించినందుకు సీఎంకు మంత్రి సురేఖ ధన్యవాదాలు తెలిపారు...!

## గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**నల్లగొండ, జూన్ 24 ( అన్వేషనేత్రం ప్రతినిధి,):**

గిరిజనులు, ఎరుకలు, యానాదుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్టీ రిజర్వేషన్లు అమలు చేసి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న బస్సు యాత్రకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని గిరిజన ఎమ్మెల్యేల బృందం ఆహ్వానించింది. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గిరిజనులు, ఎరుకలు, యానాదుల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. ఎస్టీ రిజర్వేషన్ల అమలుతో వేలాది మంది గిరిజన యువతకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అవకాశాలు లభించాయని పేర్కొన్నారు. రిజర్వేషన్లు అమలై 50 ఏళ్లు పూర్తైన సందర్భంగా చేపడుతున్న బస్సు యాత్ర ద్వారా గిరిజనుల చరిత్ర, హక్కులు, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా గిరిజనుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. బస్సు యాత్రను విజయవంతం చేయాలని గిరిజన ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు.





వేట ఇండియా కార్యక్రమం ఈరోజు హైదరాబాద్ జూబ్లీ హిల్స్ కన్వెన్షన్ లో మహిళ సాధికారత, అభివృద్ధి మరియు నాయకత్వ వికాసమే లక్ష్యంగా ఈరోజు నిర్వహించినటువంటి వేట కార్యక్రమంలో పాల్గొని నిర్వాహకులు శ్రీమతి ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారిని మరియు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గారిని శాలువాతో సత్కరించిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీమతి శ్రీ పెదగాని కళావతి సోమన్న దంపతులు, తొర్రూర్ మాజీ సర్పంచ్ చాపల బాపురెడ్డి అనిత దంపతులు మరియు మమతా రెడ్డి గారు

## ప్రతి ఓటు విలువైనదే.. ప్రతి ఓటును పరిరక్షిద్దాం..???

సర్ ప్రక్రియలో ప్రతి ఓటును కాపాడుకునేందుకు అప్రమత్తంగా ఉండాలి.
బూత్ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు నిరంతర పర్యవేక్షణ అవసరం.
డౌట్ ఓట్లు, ఓటర్ మ్యాపింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి.
ఓటర్ల జాబితా ఖరారయ్యే వరకు కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి.
స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ా×=) కార్యక్రమంపై అవగాహన పెంచుకుందాం..ఓటరుగా మన బాధ్యత తెలుసుకుందాం.
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్



## తెలంగాణలో ప్రతి ఒక్క గిరిజన. ఆదివాసి ఎరుకల దళిత విద్యార్థులకు గురుకుల పాఠశాలలో. సీట్లు ఇవ్వాలి అని డిమాండ్. కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



ఈరోజు హైదరాబాదులో మాసాబ్ ట్యాంక్ గిరిజన సంక్షేమ శాఖలో గురుకులం పాఠశాల డైరెక్టర్ గారి కార్యాలయం సమావేశం తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో. కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో ఎరుకల. ఆదివాసి గిరిజనులకు దళితులకు విద్యార్థులు గురుకుల పాఠశాలలో నవోదయ ఏకలవ్య పరీక్ష రాసి రానివారందరికీ తప్పకుండా అడ్మిషన్ ఇవ్వాలని. ప్రభుత్వాని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్మీ. పార్టీ రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షుడు కొంగరి అశోక్. ఎల్బీనగర్ నియోజకవర్గం అధ్యక్షుడు ఉంద్రాతి రవి శ్రీనివాస్ వెంకటేశ్వర్లు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్న కోనేటి నరసింహ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



మెదక్ నియోజకవర్గం, నార్సింగ్ మండలం, కాస్లాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త శ్రీ నిఖిల్ గారి సోదరి వివాహ వేడుకకు హాజరైన మెదక్ శాసనసభ్యులు డా. మైనంపల్లి రోహిత్ రావు గారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, అన్యోన్యంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

సినీ రంగ లేడీ శివంగి.. తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యురాలు ఆత్మీయ అక్క మన అందరి రాములమ్మ.. విజయశాంతి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.. భవిష్యత్ లో ఇంక మరి ఎన్నో ఆనందకరమైన పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలి అని మనసారా కోరుకుంటున్నాను..????
మీ.
శ్రీమతి చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి గారు.
తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్



"ప్రజల సమస్యల పరిష్కారమే మా లక్ష్యం. ఎమ్మెల్యే శ్రీ జయవీర్ రెడ్డి గారు ప్రతి ఇంటి సమస్యను తెలుసుకొని, తక్షణ చర్యలతో న్యాయం జరిగేలా కృషి చేస్తున్నాం. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేయడమే మా బాధ్యత."






RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# 1/70 చట్టం ఎవరి కోసం?



దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79ఏళ్లు గడుస్తున్నా 1950 నుండి ఆదివాసులకు హక్కులు అమలవుతున్నా నేటికీ అగ్గిరాజేస్తున్న అనేక ఆదివాసీ భూమి పోరాటాలు కొనసాగుతూనే ఉన్నాయి. జల్, జంగల్, జమీన్ నినాదం ఆదివాసీ ప్రాంతాలలో అగ్నిజ్వాల రగులుతూనే ఉంది. ప్రభుత్వ పాలనకు ముందు బ్రిటీష్, నిజాం నవాబులు, అంతకుముందు కాకతీయులు, అలాగే మౌర్యచక్రవర్తుల పాలనలో సైతం ఆదివాసీల మనుగడే ప్రశ్నార్థకంగా మారిన తరుణంలో వారి నుండి తిరుగుబాటు పోరాటాలు జరిగాయనడానికి చారిత్రక సాక్ష్యాలు లేకపోలేదు. స్వయం పాలనకోసం కాకతీయులతో పోరాడి అసువులు బాసిన సమ్మక్క సారలమ్మ నుండి నిజాం సేనలతో పోరుచేసిన రాంజీ గోండ్, కొమరంభీం వరకు అలాగే మహారాష్ట్ర, చందా, బస్తర్, జార్ఖండ్ వంటి ప్రాంతాల్లో సిద్కాకి బాబురావు, వీర్ నారాయణసింగ్, బిర్సాముండా, మాణిక్ ఫర్డ్, బల్లార్షా వంటి యుగపురుషుల తిరుగుబాటు తమ మనుగడకోసం, భారతదేశ స్వాతంత్ర్యం కోసం చివరి శ్వాసవరకు పోరాడి ఉరి తీయబడటం, కాల్చివేతకు గురికావడం అంటే అతిశయోక్తి కాదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు నేతృత్వంలో భద్రాచలం నుండి రంపచోడవరం, ఏలూరు దాకా జరిగిన పోరాటాన్ని అణచివేసేందుకు బ్రిటీష్ ప్రభుత్వానికి రెండు సంవత్సరాలకు పైగా సమయం పట్టింది. ఆదిలాబాద్ జిల్లాలో కొమరంభీం పోరాటాన్ని అణచివేసేందుకు నిజాం రాజు, మైసూర్ మహారాజు సైనిక దళాల సహాయం తీసుకోవడం జరిగింది అంటే ఆదివాసీ పోరాటాలపై ఆనాటి సామంత రాజుల నియంత్రణ, అణచివేతలు ఆనాటి నుంచి ఆదివాసులపై కొనసాగుతూనే ఉన్నాయి. షెడ్యూల్డ్ ఏరియాలో వలస గిరిజనేతరులు బినామీల పేర్లతో ఆదివాసుల భూములను చట్ట విరుద్ధంగా విక్రయిస్తూ.. ఆదివాసుల హక్కులకే భంగం కలిగిస్తున్నారు. ఆకృత్యాలపై ప్రభుత్వం, పాలకులు, ఆదివాసీ ప్రజాప్రతినిధులు పట్టించుకునే నాథుడే కరువైయుండని ఆదివాసీ ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 1/70 చట్టం నిబంధనలకు విరుద్ధంగా గిరిజనేతరుడు మరొక గిరిజనేతరుని వద్ద భూమి కొనుగోలు చేస్తే ఆ భూమిపై కొనుగోలుదారుడు, అమ్మకందారుడు ఇద్దరూ ఆ భూమిపై హక్కులు కోల్పోతారని1993లో రాష్ట్ర హైకోర్ట్ తీర్పు ఇచ్చింది. నాడు చోటుచేసుకున్న వాస్తవ పరిస్థితులు అంటే 1960 దశకంలో నక్సల్స్ నేతృత్వంలో జరిగిన పీడిత ప్రజల శ్రీకాకుళ గిరిజన తిరుగుబాటు వంటి పోరాటాల దాకా రాష్ట్రంలో గిరిజనుల యోగక్షేమాలు కనుక్కున్న వాళ్లు అతితక్కువలో తక్కువే. ఆ తర్వాత మాత్రం ఆదివాసుల మంచిచెడుల గురించి చర్చించడం, కొత్త చట్టాలు, కొత్త సంస్థలు వచ్చాయి. అందులో ఒకటి రెగ్యులేషన్ 1 ఆఫ్ 1970, ఇది 1959 నాటి చట్టాన్ని సవరించి రెండు బలమైన మార్పులను ప్రవేశపెట్టింది. 1). ఇక మీదట షెడ్యూల్డ్ ప్రాంతాలలో గిరిజనుల నుండి గిరిజనేతరులకు జరిగే భూబదలాయింపులే కాదు, గిరిజనేతరుల నుండి గిరిజనేతరులకు జరిగే భూబదలాయింపులు కూడా చెల్లవు. 2). షెడ్యూల్డ్ ప్రాంతాలలో భూమి కలిగి ఉన్న గిరిజనేతరులు ఆ భూమిని తాము అక్రమంగా సంపాదించుకోలేదని తామే రుజువు చేసుకోవాలి. అంతవరకు అది గిరిజనుల భూమిగా భావించబడుతుంది. ˇ (బర్డెన్ ఆఫ్ ప్రూఫ్) గిరిజనేతరుల మీదనే ఉన్నదనేది తేటతెల్లం. దీని ఫలితంగా గిరిజనుల నుండి ఫిర్యాదు లేకుండానే సంబంధిత ప్రభుత్వ అధికారి షెడ్యూల్డ్ ప్రాంతాలలో భూమి ఉన్న గిరిజనేతరులందరికీ నోటీస్ జారీ చేయవచ్చును. నీ భూమి అక్రమంగా సంపాదించుకున్నది కాదని నిరూపించుకోమ్మని అడగవచ్చును. సమాధానం సంతృప్తికరంగా లేకపోతే ఆ భూమిని స్వాధీనం చేసుకొని భూమి లేని గిరిజనులకు ఇవ్వవచ్చునన్నది స్పష్టం. 1/70 చట్టం నిబంధనలకు విరుద్ధంగా గిరిజనేతరుడు మరొక గిరిజనేతరుని వద్ద భూమి కొనుగోలు చేస్తే ఆ భూమిపై కొనుగోలుదారుడు, అమ్మకందారుడు ఇద్దరూ ఆ భూమిపై హక్కులు కోల్పోతారని 1993లో రాష్ట్ర హైకోర్ట్ తీర్పు ఇచ్చింది. షెడ్యూల్డ్ ప్రాంతంలో గల ప్రభుత్వ భూమిని గిరిజనేతరులకు బదలాయించడం చెల్లదని, రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా 1/70 భూ నిబంధనల కింద గిరిజనేతరునిగానే భావించాలని 1997లో సమతా, మైనింగ్ కంపెనీకి మధ్య నడిచిన కేసులో సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అటవీ భూమి నుండి వారిని తొలగించడం లేదా వారి అటవీ భూమి హక్కుల్లో జోక్యం చేసుకోవడం, గిరిజనులకు మాయమాటలు చెప్పి వారి జీవనోపాధి అయిన వ్యవసాయం చేసుకునే భూమిని సొంతం చేసుకోవడం కూడా అత్యాచారమే అని కొత్తగా రూపొందించిన సవరణ చట్టం 2015 తెలియజేస్తుంది. ఆదివాసుల కోసం ఎంతో బలమైన చట్టాలు ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంత ఆదివాసులకు తీవ్రమైన అన్యాయం జరుగుతూనే ఉంది. ఎందరో ఆదివాసీ పోరాట యోధులు, బుద్ధిజీవులు నేతృత్వంలో 1960 దశకంలో నాడు ఏ అమాయకపు ఆదివాసీల కోసమైతే పోరాటాలు జరిగాయో ఆదివాసీల ప్రజల రక్షణ కోసం ఎల్‌టిఆర్ చట్టం, 1/70 యాక్ట్, పేసా గ్రామ సభ, వడ్డీ వ్యాపారాలని నిషేధిత చట్టం, అటవీ హక్కుల చట్టం వంటి అనేక చట్టాలను ప్రభుత్వాలు తీసుకువచ్చాయి. అక్రమంగా వలస వచ్చిన గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతాలలో అంగ బలం, ఆర్థిక బలం, రాజకీయ బలం పెంచుకొని ఆదివాసుల హక్కులను, చట్టాలను లెక్కచేయకుండా ఆదివాసుల భూములను బినామీ పేర్లతో ఆక్రమించుకొని వారే నిజమైన హక్కుదారులుగా రాజ్యమేలుతున్నారు. ఆదివాసీ ప్రాంతాలలో హక్కులు అడ్డొస్తున్నాయన్న పేరుతో గిరిజనేతరులు ఏజెన్సీ ప్రాంతా భూములు, ఉద్యోగ అవకాశాలను దెబ్బతీసేందుకు 1998 లో జిఒ నెంబర్ 275 ను వలస గిరిజనేతరులు ఆంధ్రప్రదేశ్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోర్టులో కేసు వేసి రద్దు చేయించారు.

# బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర లాభాలు 23 శాతం వృద్ధి

**ముంబయి :**

ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర (బిఒఎం) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం సెప్టెంబర్‌తో ముగిసిన రెండో త్రైమాసికం (క్యూ2)లో 23 శాతం




వృద్ధితో రూ.1,633 కోట్ల నికర లాభాలు ప్రకటించింది. మొండి బాకీలు తగ్గడంతో పాటుగా నికర వడ్డీ ఆదాయం పెరగడంతో మెరుగైన ఫలితాలను నమోదు చేయగలిగింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.1,327 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.6,017 కోట్లుగా ఉన్న వడ్డీ ఆదాయం.. గడిచిన క్యూలో రూ.7,128 కోట్లకు పెరిగింది. 2025 సెప్టెంబర్ ముగింపు నాటికి బిఒఎం స్థూల నిరర్థక ఆస్తులు (ఎన్‌పిఎ) 1.72 శాతానికి పరిమితమయ్యాయి. గతేడాది ఇదే సమయం నాటికి 1.84 శాతం జిఎన్‌పిఎ నమోదయ్యింది. నికర నిరర్థక ఆస్తులు 0.2 శాతం నుంచి 0.18 శాతానికి తగ్గాయి.

# రెండో రోజూ మార్కెట్లకు నష్టాలు

**ముంబయి :**

చైనా, అమెరికా మధ్య నెలకొన్న నూతన వాణిజ్య ఆందోళనలు, టారిఫ్‌ల పెంపు భయాలు మార్కెట్లను ఒత్తిడికి గురి చేస్తోన్నాయి. భారత ఆర్థిక వ్యవస్థలోనూ ఎలాంటి సానుకూల అంశాలు కానరాకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు మొగ్గు చూపడంతో వరుసగా రెండో రోజూ సూచీలు నష్టాలను చవి చూశాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 297 పాయింట్లు లేదా 0.36 శాతం పతనమై 82,030కు పడిపోయింది. అదే బాటలో ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 81.85 పాయింట్లు లేదా 0.32 శాతం నష్టంతో 25,145 వద్ద ముగిసింది. బిఎస్‌ఇలో బజాజ్ ఫినాన్స్, ట్రెంట్, టాటా స్టీల్, బిఇఎల్ సూచీలు అధిక నష్టాలను చవి చూడగా.. టెక్ మహీంద్రా, ఐసిఐసిఐ బ్యాంక్, పవర్ గ్రిడ్, హెచ్‌యుఎల్ సూచీలు లాభాలను ఆర్జించిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మిడ్‌క్యాప్ సూచీ 0.75 శాతం, స్మాల్ క్యాప్ 0.89 శాతం చొప్పున నష్టపోయాయి.

# రెండు అమెరికా కంపెనీలకు భారత సంతతి సిఇఒల నియామకం

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు. రెండో కంపెనీ చికాగో %ళౌరి% ముంబై: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్1బి వీసా నియమాలను కఠినతరం చేస్తున్న నేపథ్యంలో అక్కడి కంపెనీలు మాత్రం సిఇఒ స్థానాలకు భారతీయుల వైపే మొగ్గుచూపుతున్నాయి. తాజాగా**

చందా తెలంగాణ వార్తలు వీడియో వార్తలు సేవ ఆంధ్రప్రదేశ్ వార్తలు ఆధ్యాత్మిక పుస్తకాలు ఆన్‌లైన్ వార్తల వీడియోలు స్థానిక టూర్ ప్యాకేజీలు టిమొబైల్ సిఇఒగా శ్రీనివాస్ ఐఐఎం అహ్మదాబాద్ ఆలుమ్నస్ గోపాలన్, ప్రస్తుతం టిమొబైల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 2020 నుండి కంపెనీని నడిపించిన మైక్ సీవర్ట్, కొత్తగా రూపొందించిన వైస్ చైర్మన్ స్థానంలోకి మారుతున్నారు. టిమొబైల్ తదుపరి సిఇఒగా బాధ్యతలు చేపట్టడం గౌరవంగా భావిస్తున్నానని గోపాలన్ లింక్డ్ఇన్‌లో ప్రకటించారు. వినియోగదారులకు కొత్త రీతిలో సేవలందించడానికి సాహసోపేత మార్పులు చేయడం తనకెంతో ఇష్టమైందని అన్నారు. గోపాలన్ వృత్తి జీవితంలో అనేక దేశాలు, రంగాలలో పనిచేసిన అనుభవం ఉంది. హిందుస్తాన్ యూనిలివర్‌లో మేనేజ్‌మెంట్ ట్రైనీగా ప్రారంభించి, భారతి ఎయిర్‌టెల్, వోడాఫోన్, కాపిటల్ వన్, డాయ్చ్ టెలికాం వంటి కంపెనీల్లో సీనియర్ పాత్రలు నిర్వహించారు. జర్మనీలో మొబైల్ మార్కెట్ షేర్ రికార్డు సాధించి, ఫైబర్ నెట్‌వర్క్‌ను కోట్ల హోమ్‌లకు విస్తరించారు. టిమొబైల్‌లో 5జి, ఎఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కార్యక్రమాలను నడిపించారు. ఈ సందర్భంగా సీవర్ట్ మాట్లాడుతూ.. గోపాలన్‌ను అత్యంత నై పుణ్యవంతుడు,





**అమెరికాలోని రెండు పెద్ద కంపెనీలు భారత సంతతికి చెందిన సిఇఒ (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)లను నియమించాయి. దీనిలో మొదటి కంపెనీ అమెరికా టెలికాం దిగ్గజం టిమొబైల్, ఈ కంపెనీకి నవంబర్ 1 నుండి 55 ఏళ్ళ శ్రీనివాస్ శ్రీని గోపాలన్ సిఇఒగా బాధ్యతలు చేపట్టనున్నారు.**

రెండో కంపెనీ చికాగో కేంద్రంగా ఉన్న బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్, దీనికి రాహుల్ గోయల్ (49) అక్టోబర్ 1 నుండి కొత్త సిఇఒగా బాధ్యతలు స్వీకరించనున్నారు. – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మరిన్ని కనుగొనండి సాంకేతిక గాడ్జెట్లు ప్రభుత్వ ఉద్యోగాలకు కోచింగ్ ఈ–పేపర్ చందా ఈ–పేపరు అద్భుత అవగాహనతో ఉన్న వ్యక్తి అని పేర్కొన్నారు. %ూశ్రీంశీ =ఝఎ% – 'మిత్ర మండలి' అందరినీ నవ్విస్తుంది మోల్సన్ కూర్స్ సిఇఒగా రాహుల్ అమెరికాలో బేవరేజ్ దిగ్గజం మోల్సన్ కూర్స్ రాహుల్ గోయల్‌ను అక్టోబర్ 1 నుండి నూతన అధ్యక్షుడు, సిఇఒగా నియమించింది. 49 ఏళ్ళ గోయల్, గేవిన్ హాటర్స్‌లే స్థానంలో బాధ్యతలు చేపడుతున్నారు. భారతీయుడైన గోయల్ మైసూర్‌లో ఇంజనీరింగ్ చదివి, డెన్వర్‌లో బిజినెస్ స్టడీస్ కోసం అమెరికాకు వెళ్లారు. గోయల్‌కు అమెరికా, బ్రిటన్, భారత్‌లో కూర్స్, మోల్సన్ బ్రాండ్లలో అనుభవం ఉంది. మోల్సన్ కూర్స్ బోర్డు చైర్మన్ డేవిడ్ కూర్స్ మాట్లాడుతూ, సిఇఒ వారసత్వ ప్రక్రియ తర్వాత రాహుల్ సరైన అనుభవం, విజన్ సంస్థ తదుపరి వృద్ధికి దోహదం చేస్తుందని స్పష్టమైందని అన్నారు.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషణనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# రూపాయి చారిత్రాత్మక పతనం

## డాలర్‌తో పోల్చితే 88.80కు క్షీణత

**ముంబయి :**

అంతర్జాతీయ ద్రవ్య మార్కెట్‌లో రూపాయి విలువ ఆల్‌టైం కనిష్ట స్థాయికి పడిపోయింది. రూపాయి చరిత్రలోనే ఎప్పుడూ లేని స్థాయిలో ఇంట్రాడేలో 88.81కు పతనమయ్యింది. భారత్‌పై అమెరికా వేసిన భారీ టారిఫ్‌లతో దేశీయ ఎగుమతులపై ప్రతికూల ప్రభావం నెలకొనడంతో రూపాయిపై ఒత్తిడి నెలకొందని నిపుణులు పేర్కొన్నారు. మరోవైపు డాలర్ల కొనుగోళ్లకు దిగుమతిదారులు మొగ్గు చూపడం, రూపాయి పతనాన్ని కట్టడి చేయడంలో మోడీ సర్కార్ విఫలం కావడం, స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి, ఎఫ్ఐఐలు తరలిపోవడం తదితర పరిణామాలు దేశీయ కరెన్సీని రికార్డ్ కనిష్టానికి నెట్టాయి. ఈ నేపథ్యంలోనే మంగళవారం డాలర్‌తో రూపాయి మారకం విలువ మరో 12 పైసలు పతనమై 88.80కి దిగజారింది. ఫారెక్స్ మార్కెట్‌లో ఉదయం 88.73 వద్ద ప్రారంభమైన రూపాయి విలువ ఓ దశలో 88.81 అత్యల్ప స్థాయికి పడిపోయింది. ఇంతక్రితం సెప్టెంబర్ 30న 88.80 కనిష్ట స్థాయిని తాకింది. ఆ తర్వాత ఈ స్థాయిలో పడిపోవడం ఇదే తొలిసారి. రూపాయి విలువ పతనం అంతర్జాతీయ మార్కెట్‌లో దిగుమతులను భారం చేయనున్నాయి. మరోవైపు విదేశీ చెల్లింపుల భారం పెరిగిపోనుంది.



# అతిరథమహారథుల మధ్య పెద్దఎత్తున ప్రారంభం అయిన వెట ఇండియా కార్యక్రమం..




ఉమెన్ ఎంపవర్‌మెంట్‌కు మార్గదర్శకురాలు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు, మహిళా అభ్యున్నతికి అనునిత్యం కృషి చేస్తున్న ఆదిపరాశక్తి, పాలకుర్తి పేద ప్రజల గుండెచప్పుడు గౌరవ శ్రీమతి హనుమానుల ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు.
తెలంగాణ రాష్ట్రంలో రేపు ప్రారంభం కానున్న వేటా ఇండియా (ఔజుూా ×అఎఋ) కార్యక్రమం ఘనవిజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మహిళల సాధికారత, స్వావలంబన, సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధి కోసం మీరు చేస్తున్న నిరంతర కృషి ఎంతో ఆదర్శనీయమైనది. మీ అంకితభావం, సేవా తత్వం వేలాది మంది మహిళలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి.మీ నాయకత్వంలో వేటా ఇండియా మరెన్నో మహిళల జీవితాల్లో వెలుగులు నింపి, వారికి కొత్త అవకాశాలు కల్పిస్తూ మహిళా శక్తికి మరింత బలం చేకూర్చాలని ఆకాంక్షిస్తున్నాను. మీరు చేపట్టిన ఈ మహత్తర కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా విశేష ఆదరణ పొందుతూ విజయవంతంగా ముందుకు సాగాలని కోరుకుంటున్నాను.
మీ సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, ప్రజలకు మరింత చేరువ కావాలని, మహిళా సాధికారతకు మీరు చేస్తున్న కృషి మరిన్ని విజయాలను అందుకోవాలని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.
-- ధారావత్ సురేష్ నాయక్
కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.




మహిళా సాధికారత, అభివృద్ధి మరియు నాయకత్వ వికాసమే లక్ష్యంగా అమెరికాలో విజయవంతంగా కొనసాగుతున్న ఉమెన్ ఎంపవర్‌మెంట్ తెలుగు అసోసియేషన్- ఔజుూా సేవలు ఇండియాలోనూ ప్రారంభమయ్యాయి. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ కన్వెన్షన్ సెంటర్ వేదికగా అట్టహాసంగా జరిగిన వెటా ఇండియా ప్రారంభోత్సవ వేడుకకు ముఖ్యఅతిథులుగా హాజరైన మంత్రులు పొన్నం ప్రభాకర్ గారు, వివేక్ వెంకటస్వామి గారు మరియు తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత గారికి వెటా ఫౌండర్ మరియు







చైర్‌పర్సన్ ఝాన్సీ రెడ్డి గారు పుష్పగుచ్ఛం ఇచ్చి సాదరంగా ఆహ్వానించారు. వీరితో పాటు భారతీయ మహిళా జాతీయ సమాఖ్య సీనియర్ లీడర్ ప్రేమ్ పావని గారు, భారతీయ మహిళా మోర్చా తెలంగాణ శాఖ అధ్యక్షురాలు మేకల శిల్పారెడ్డి గారు మరియు వెటా ప్రతినిధులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, అభితేజ కొండ, సునీత గంపా, శైలజా కల్లూరి, విశ్వ వేమిరెడ్డే తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. మహిళలు ప్రతి రంగంలో ముందంజలో నిలవాలంటే నాయకత్వ నైపుణ్యాలు, ఆర్థిక స్వావలంబన, సామాజిక అవగాహన ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళల విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాలు, సామాజిక సేవా కార్యక్రమాల్లో వెటా ఇండియా కీలక పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. అమెరికాలో ఇప్పటికే మహిళా అభివృద్ధి, నెట్‌వర్కింగ్, లీడర్‌షిప్ ప్రోగ్రామ్‌ల ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందిన వెటా.. ఇప్పుడు ఇండియాలోనూ మహిళలకు ఒక బలమైన వేదికగా మారబోతోందని నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ స్థాయి నుంచి నగరాల వరకు మహిళల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ వేడుకలకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో మహిళలు, యువతులు, సామాజిక కార్యకర్తలు, వ్యాపారవేత్తలు హాజరయ్యారు.

## ధాన్యం కొనుగోలుపై గాంధీ భవన్‌లో విలేకరుల సమావేశం




ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ౹ాజజ వైస్ ఛైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ౹ాజ డిపార్ట్‌మెంట్ తెలంగాణలోమునుపటికాంటే ఎనబై లక్షల టన్నుల ఎక్కువ ధాన్యం రావదంతో కొనుగోలుపై కొంత ఆలశ్యం కావటం సహజం దానికి ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను తిప్పికొట్టడానికి ప్రెస్ మీట్ నిర్వహించి వాస్తవ పరిస్తి తులను వివరించిన ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస్, వైస్ చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ఎస్సీ డిపార్ట్‌మెంట్ నాయకులు

## వెట లో మంత్రి పొన్నం తో కొడకండ్ల నాయకులు



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు శ్రీమతి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ జూబ్లీహిల్స్ జూబ్లీ కాన్వెన్షన్ లో ప్రతిష్టత్మకంగా ఏర్పాటు చేసిన" వెట "కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారితో మండల నాయకులను ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి లు పరిచయం చేయించారు ఈ సందర్భంగా మంత్రి మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయక్ తో కరచాలం చేస్తూ అవకాశం సందర్భోచితంగా మా కార్యాలనికి రావొచ్చాన్నారు నా యొక్క సహాయ సహకారాలు అందిస్తానన్నారు కార్యక్రమం లో పలువురు నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ నాగరాజు సొసైటీ డైరెక్టర్ ఉప్పలయ్య గౌడ్ మండల బీసీ సెల్ నాయకులు శివకుమార్ లక్ష్మయ్య పల్లి వార్డు మెంబర్ ప్రభుదాస్ వివిధ గ్రామాల సర్పంచ్లు ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు మహిళా అధ్యక్షురాలు సీనియర్ నాయకుడు తదితరులు పాల్గొన్నారు

## వెట"కు కు బయలుదేరిన మహిళా లోకం

భారతదేశ "వెట" వ్యవస్థాపకురాలు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీమతి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి సారధ్యం లో హైదరాబాద్ జూబ్లీహిల్స్ కన్వేన్షన్ లో నిర్వహించిన వెట " కార్యక్రమానికి బయలుదేరిన మహిళా బస్సు ను ప్రారంభించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దారవత్ సురేష్ నాయక్
ఈ ప్రారంభ కార్యక్రమంలో కొడకండ్ల మండల సర్పంచ్లు దేవరుప్పుల మండల సర్పంచ్లు మహిళా అధ్యక్షురాలు ఏఎంసీ డైరెక్టర్లు సొసైటీ డైరెక్టర్లు వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు



## ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల మెరుగుదలపై ప్రత్యేక అధికారి ఆకస్మిక తనిఖీలు



**నల్లగొండ, జూన్ 24 (అన్వేషనేత్రం ప్రతినిధి ):**

ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి, ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక నల్గొండ జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పేర్కొన్నారు.
ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణపై సమీక్షలో భాగంగా బుధవారం జిల్లాకు వచ్చిన ఆయన, నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి వైద్య సేవలు, మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి సేవలపై వివరాలు తెలుసుకున్నారు.
ఈ-ఔషధి, టీ-హబ్ నిర్ధారణ కేంద్రం, రేడియాలజీ విభాగం, పురుష శస్త్రచికిత్స విభాగం, ఐసీయూ, సీటీ స్కాన్ కేంద్రం తదితర విభాగాలను పరిశీలించిన ఆయన, యంత్రాల పనితీరు, సేవల అందుబాటు గురించి సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైల్వే స్టేషన్ సమీపంలోని కేంద్ర ఔషధ భండాగారాన్ని తనిఖీ చేసి, మందుల నిల్వ, సరఫరా విధానాన్ని రికార్డుల ద్వారా పరిశీలించారు.
మీడియాతో మాట్లాడిన డాక్టర్ గౌరవ్ ఉప్పల్, 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక సమీక్షలో భాగంగానే జిల్లాలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. టీజీఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా తాను వివిధ ఆసుపత్రుల్లో సదుపాయాలు, వైద్య పరికరాలు, మందుల సరఫరాను సమీక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ పరిశీలనల ద్వారా అవసరమైన పరికరాలను గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రోగుల అభిప్రాయాలను కూడా తెలుసుకున్నట్లు పేర్కొన్నారు. నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎంఆర్ఐ స్కానింగ్ అవసరమని వైద్యులు కోరినట్లు, సీటీ స్కాన్ యంత్రానికి మరమ్మతులు అవసరమని తమ దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ నివేదిక అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన నల్గొండ పట్టణంలోని మాన్యం చెల్క పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడి రికార్డులు, ఓపీ వివరాలు పరిశీలించి రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ-ఆరోగ్యం, హెచ్ఎంఎస్, ఈ-ఔషధి వంటి వ్యవస్థల ద్వారా మందుల పంపిణీ, డేటా నమోదు వివరాలను మెడికల్ ఆఫీసర్, ఫార్మసిస్ట్‌తో సమీక్షించారు. ఈ వ్యవస్థలపై సమగ్ర నివేదిక అందించాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రాహుల్, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.



ఈరోజు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బాలాజీ నగర్ లోని జవహర్ నగర్ లో సిపిఐ కాలనీ జ్యోతి వెల్ఫేర్ అసోసియేషన్ హాల్లో ఇందిరా మహిళా శక్తి మహిళా స్వయం సహాయక సంఘం అక్కాచెల్లెళ్లకు రేవంతన్న కానుక ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయడం జరిగింది
ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల లీడర్ శోభా రెడ్డి గారు మరియు ఆర్ పి లక్ష్మీ ,గారు ఆర్ పి రేణుక ,గారు మరియు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జనరల్ సెక్రటరీలి రేణు కుమార్‌లి గారు,లి కేతిరెడ్డి శకుంతల రెడ్డి లివర్కింగ్ ప్రెసిడెంట్
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా సేవాదళ్ గారు,లివిజయరాయిలి గారులిభాగ్యలక్ష్మిలి గారు , డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొనడం జరిగింది




24-06-2026 రోజున మడికొండ లోని సత్య సాయి కన్వెన్షన్ హాల్ బుదవారం జరిగిన డాక్టర్ కొమ్మల నాగార్జున రెడ్డి (శరణ్య హాస్పిటల్) గారి కుమార్తె చిరి చందన విహహ వేడుకల్లో మానకొండూరు మీూ
రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ౹ాజ డిపార్ట్మెంట్ అధ్యక్షులు
ఐతీ కవ్వంపల్లి సత్యనారాయణ గారు రావటం జరిగింది
వారిని మర్యాదపుర్వకంగా కలవడం జరిగింది
హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ౹ాజ డిపార్ట్మెంట్ చైర్మన్ అరురి సాంబయ్య
రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ౹ాజ డిపార్ట్మెంట్ వైస్
ప్రెసిడెంట్ వినోద్ చెపోరి
మరియు

వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ౹ాజ డిపార్ట్మెంట్ చైర్మన్ సిలువెరు శ్రీనివాస్ మరియు విజయ్.శ్రీనివాస్ సంధ్య కుమార్ , రజినీకాంత్ , పుల్లారెడ్డి, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు





# దర్వేశిపురంలో భక్తి పారవశ్యం.. శ్రీ రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**నల్లగొండ, జూన్ 24 (అన్వేషణ నేత్రం ప్రతినిధి):**

నల్లగొండ నియోజకవర్గంలోని కనగల్ మండలం దర్వేశిపురం గ్రామంలో జరుగుతున్న శ్రీ రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అమ్మవారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయం నుంచి కళ్యాణ మండపం వరకు సంప్రదాయ మేళతాళాలు, భక్తుల హర్షధ్వానాల మధ్య పట్టు వస్త్రాలను ఊరేగింపుగా తీసుకెళ్లి సమర్పించారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారు -- జమదగ్ని మహర్షి దివ్య కళ్యాణోత్సవంలో మంత్రి పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ అమ్మవారి కటాక్షం లభించి సుఖశాంతులు, ఆయురారోగ్యాలు చేకూరాలని ప్రార్థించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక ఉత్సవాలు సామాజిక ఐక్యతను పెంపొందించడంతో పాటు సంప్రదాయాలను భావితరాలకు చేరవేస్తాయని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం అవసరమైన సహకారం అందించేందుకు ప్రభుత్వం తరఫున తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, ధార్మిక వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. వేలాదిగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఆలయ పరిసరాలు భక్తి గీతాలు, మంగళ వాయిద్యాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పద్మ, ఎంపీడీవో వేద రక్షిత, ఆలయ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఈవో నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంత్రికి ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలకగా, ఉత్సవాల విజయవంతమైన నిర్వహణకు కృషి చేస్తున్న కమిటీ సభ్యులను మంత్రి అభినందించారు.

# భువనగిరి మదర్ డైయిరి లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య గారి మీడియా సమావేశం.

బీర్ల అయిలయ్య గారు మాట్లాడుతూ రైతుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం మరియు డెయిరీ యాజమాన్యం పనిచేస్తున్నాయి. ప్రైవేట్ డెయిరీలకు పాలు పోయడం కంటే రైతుల సొంత డెయిరీలకు పాలు పోస్తే వచ్చే లాభాలు తిరిగి రైతులకే చేరుతాయి. అందుకే రైతులు తమ డెయిరీలను బలోపేతం చేయాలని కోరుతున్నాము. డెయిరీ అభివృద్ధి చెందితే రైతులకు మంచి ధరలతో పాటు బోనస్‌లు కూడా అందించే అవకాశం ఉంటుంది. నేను ఇక్కడ రైతులకు హామీ ఇస్తున్నాను. మనమంతా కలిసి ఒక్క సంవత్సరం పాటు మన డెయిరీని కాపాడుకుంటే రైతులకు మరిన్ని ప్రయోజనాలు అందుతాయి. ఇటీవల డెయిరీ బోర్డు డైరెక్టర్లతో చర్చలు జరిపాం. రోజుకు వెయ్యి లీటర్లకు పైగా పాలు సరఫరా చేసే సంఘాలకు ప్రతి లీటరుకు అదనంగా ఒక రూపాయి బోనస్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. అలాగే అధిక పరిమాణంలో పాలు పోసే రైతులకు కూడా అదనపు ప్రోత్సాహకాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నాం. ఈ ఎండాకాలంలో పాల ఉత్పత్తి తగ్గినందున ప్రైవేట్ డెయిరీలు ఎక్కువ ధరలు ఇస్తున్నట్లు కనిపించవచ్చు. కానీ వర్షాకాలంలో పాల ఉత్పత్తి పెరిగినప్పుడు అదే ప్రైవేట్ సంస్థలు ధరలు తగ్గించే అవకాశం ఉంటుంది. అందువల్ల రైతులు తాత్కాలిక లాభాల కోసం కాకుండా దీర్ఘకాల ప్రయోజనాల కోసం తమ డెయిరీలకు మద్దతు ఇవ్వాలి. నల్లగొండ జిల్లా పాల ఉత్పత్తిదారులు ముఖ్యంగా తమ డెయిరీని బలోపేతం చేయాలని కోరుతున్నాము. మన డెయిరీ బలపడితే లాభాలు, బోనస్‌లు మరియు ఇతర ప్రయోజనాలు రైతులకే వస్తాయి. ఒక్క చుక్క పాలు కూడా బయటకు వెళ్లకుండా



డెయిరీకి సరఫరా చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాము. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు నిర్ణయాలు తీసుకుంటోంది. మూతపడిన పాల సేకరణ కేంద్రాలను తిరిగి ప్రారంభించడం, రైతులకు మరిన్ని సౌకర్యాలు కల్పించడం వంటి చర్యలు చేపడుతోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు, డెయిరీ సంఘాల నాయకులు అందరూ కలిసి డెయిరీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. రాబోయే రోజుల్లో రైతులకు మరిన్ని లాభాలు, బోనస్‌లు అందించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తున్నాము.



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని పార్టీ కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(రా×=) కార్యక్రమంపై బూత్ లెవల్ ఏజెంట్లు(దీూాలు) కోసం ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు,డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్య గారు పాల్గొన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు నమోదు కావడం,అనర్హుల పేర్ల తొలగింపు,వివరాల సవరణ వంటి




అంశాలపై దీూాలకు సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా దీూాలు క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సూచించారు. ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, పేరు లేదా ఇతర వివరాల్లో ఉన్న తప్పులను సరిచేయించే ప్రక్రియలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. అలాగే, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతం చేయాలని తెలిపారు. పార్టీ శ్రేణులు, దీూాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు అవగాహన కల్పించాలని, ఓటు హక్కు వినియోగంపై ప్రతి కుటుంబానికి సమాచారం చేరవేయాలని సూచించారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీల కారణంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారు "చాత్రింకి గుంజ్" కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే సీబీఎస్ఈ పేపర్ల మూల్యాంకనంలో జరిగిన అవకతవకల కారణంగా ఎంతో మంది విద్యార్థులు తీవ్ర నిరాశకు గురై, కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడ్డారు. ప్రతి విద్యార్థికి న్యాయం జరగాలి. పరీక్షల నిర్వహణలో పారదర్శకత ఉండాలి. పేపర్ లీకేజీలకు శాశ్వతంగా చెక్ పెట్టాల్సిన అవసరం ఉంది. ఈ నెల 26వ తేదీన యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు చాత్రంలో నిర్వహించే "చాత్రింకి గుంజ్" కార్యక్రమంలో విద్యార్థులు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు జిల్లా, మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, దీూాలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిక్షణ అనంతరం ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన సందేహాలను నాయకులు నివృత్తి చేసి,కార్యాచరణపై మార్గనిర్దేశం చేశారు.

# మోదీ పాలనకు 12 ఏళ్లు.. విద్యార్థులకు ఉచిత విద్యా సామగ్రి పంపిణీ

**నల్లగొండ, జూన్ 24 ( అన్వేషనేత్రం ప్రతినిధి ):**

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆర్‌కేఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచిత విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నల్లగొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ నల్లగొండ పార్లమెంట్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు యూసుఫుద్దీన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, ఎగ్జామ్ ప్యాడ్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది అని పేర్కొన్నారు. పేద మరియు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందించడం ద్వారా వారి చదువుల పట్ల ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు. సమాజ సేవలో స్వచ్ఛంద సంస్థల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. అదేవిధంగా విద్యార్థులు చిన్నప్పటి నుంచే మూడు ముఖ్యమైన




గుణాలను అలవర్చుకోవాలని సూచించారు. "మొదటిది వినడం, రెండవది చదవడం (రీడింగ్), మూడవది మాట్లాడటం. ఈ మూడు అలవాట్లు విద్యార్థులు చిన్న వయస్సులోనే పెంపొందించుకుంటే భవిష్యత్తులో ఎంతో నేర్చుకుని ఉన్నత స్థాయికి చేరుకుంటారు. జ్ఞానాన్ని సంపాదించడంలో ఈ మూడు అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి" అని పేర్కొన్నారు. ఆర్‌కేఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పిల్లి రామరాజు మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, ఆర్థిక ఇబ్బందులు వారి చదువులకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో ఫౌండేషన్ తరఫున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గత పదేళ్లుగా విద్య, వైద్యం, సామాజిక సేవా రంగాల్లో పలు కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను విస్తరించనున్నట్లు వెల్లడించారు. ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నిరుపేదలకు సహాయం చేయడం, వైద్య చికిత్స పొందుతూ మృతిచెందిన పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడం, గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాల అభివృద్ధికి తోడ్పాటు అందించడం వంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు. విద్యార్థుల అభివృద్ధే దేశ అభివృద్ధికి పునాది అని, నేటి విద్యార్థులే రేపటి భారత నిర్మాణ శిల్పులని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌కేఎస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పిల్లి కృష్ణంరాజు యాదవ్, డివిజన్ కార్పొరేటర్ పిల్లి శివరాజ్ యాదవ్ (ఎన్‌ఆర్ఐ), 25వ డివిజన్ కార్పొరేటర్ నవ్యశ్రీ, బీజేపీ నాయకులు బండారు ప్రసాద్, ఊట్కూరి వెంకటరెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు పోలేపాక సాంబయ్యా, వంగూరి రాఖీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఢిల్లీ రమేష్

కొండమల్లెపల్లి పట్టణంలోని కేఎం ఆర్ గార్డెన్స్‌లో కర్నాటిపల్లి గ్రామ పంచాయతీకి చెందిన విజయ కుమారుడి వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు ప్రముఖ సామాజికవేత్త ఢిల్లీ రమేష్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శ్రీను, శశి, రమేష్, పవన్ తదితరులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేడుక కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించబడింది.



# రోల్ మోడల్ సిటీగా నల్లగొండ.. మహిళా సాధికారతకు పెద్దపీట

**నల్లగొండ, జూన్ 24 (అన్వేషనేత్రం ప్రతినిధి)**

మహిళా సాధికారతను కేంద్రబిందువుగా చేసుకుని నల్లగొండ నగరాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచే 'రోల్ మోడల్ సిటీ'గా తీర్చిదిద్దేందుకు భారీ ప్రణాళికలు రూపొందించామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం రూ. 1.20 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఆర్టీసీ బస్టాండ్ విస్తరణ, ఆధునికీకరణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నగరంలో కొత్త సిటీ బస్సు సర్వీసులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి





మాట్లాడుతూ, నల్లగొండను సాధారణ పట్టణంగా కాకుండా ఆధునిక మౌలిక సదుపాయాలు, మెరుగైన రవాణా వ్యవస్థతో రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే నగరంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. పట్టణంలో రవాణా సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. షాపింగ్ సహా వివిధ అవసరాల కోసం నగరంలో సంచరించే మహిళలకు సౌకర్యం కల్పించేలా కొత్త సిటీ బస్సులను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. మెడికల్ కళాశాల విద్యార్థులు ఆస్పత్రికి వెళ్లేందుకు ఇకపై ఆటోలపై ఆధారపడాల్సిన అవసరం లేదని, వారికి ఈ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు.

నల్లగొండ బస్టాండ్ నుంచి చెరువుగట్టు, ఎస్ఎల్‌బీసీ మార్గంతో పాటు ధరవేశిపురం నుంచి దుప్పలపల్లి వరకు బస్సు సర్వీసులను నడుపుతామని తెలిపారు. అదనంగా మరో 30 బస్సులను నల్లగొండకు కేటాయించినట్లు పేర్కొన్నారు. ప్రాథమికంగా రూ. 1.20 కోట్లతో చేపట్టే పనులకు తోడు మరో రూ. 5 కోట్లు వెచ్చించి బస్టాండ్‌ను అత్యాధునిక సదుపాయాలతో కూడిన గుర్తింపు కేంద్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. బస్టాండ్‌లో స్వంత పెట్రోల్ బంక్‌తో పాటు 'ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, రెస్టారెంట్'ను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.

పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రూ. 83 కోట్ల వ్యయంతో అత్యాధునిక నీటి శుద్ధి వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన నగర నిర్మాణమే లక్ష్యంగా మున్సిపల్ యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని చెప్పారు. నల్లగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచే మోడల్ సిటీగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఈడీ కురిశా ఖాన్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్‌రెడ్డి, ఆర్థిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్న, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.








# నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుల నియామకం

కార్యకర్తలను సమన్వయం చేసుకొని పార్టీని మరింత బలోపేతం చేయాలని ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారు అన్నారునకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుల నియామక కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.నకిరేకల్ మండల అధ్యక్షులుగా గాదగోని కొండయ్య గారు , టౌన్ అధ్యక్షులుగా లింగాల వెంకన్న గారు , కేతేపల్లి మండల అధ్యక్షులుగా ఎడ్ల ప్రవీణ్ గారు , కట్టంగూర్ మండల అధ్యక్షులుగా సుంకరబోయిన వెంకన్న గారు , నార్కట్‌పల్లి మండల అధ్యక్షులుగా గాయం శ్యామ్ సుందర్ రెడ్డి గారు , చిట్యాల మండల అధ్యక్షులుగా జడల చిన్న మల్లయ్య గారు , చిట్యాల టౌన్ అధ్యక్షులుగా ఎద్దులపూరి కృష్ణ గారిని







నియమించటం జరిగింది. ఈ నియామక పత్రాలను ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత గారు వారికి అందజేశారు.పార్టీ బలోపేతానికి సీనియర్ల సలహాలు తీసుకోవాలి: ఎమ్మెల్యేఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు మాట్లాడుతూ, పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన సీనియర్ నాయకుల సలహాలు, సూచనలు తీసుకుంటూ పార్టీని మరింత బలోపేతం చేయాలని సూచించారు.ప్రతి మండలం, ప్రతి పట్టణంలో పార్టీ సమావేశాలు నిర్వహించి కార్యకర్తలను సమన్వయం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఓట్ల సవరణపై ప్రజలకు అవగాహన కల్పించాలిప్రస్తుతం ప్రతి గ్రామంలో ఓట్ల సవరణ కార్యక్రమం జరుగుతోందని, ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. "ఓటు అనేది ప్రజల మౌలిక హక్కు" అని పేర్కొంటూ, పార్టీ కోసం నిజాయితీగా కష్టపడే కార్యకర్తలను తప్పకుండా గుర్తించి ప్రోత్సహిస్తామని హామీ ఇచ్చారు.ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందిఅదేవిధంగా గత ప్రభుత్వ హయాంలో చెరువులు, కుంటలపై వేలాది





అక్రమ నిర్మాణాలు జరిగాయని ఆరోపిస్తూ, ప్రజా సమస్యలపై కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు.





**నకిరేకల్ :-**

నకిరేకల్ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన వాసికర్ స్కూల్ ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గారు.ఈ సందర్భంగా, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఉత్తమ విలువలు బోదించాలని ఆకాంక్షించారు.



ఈరోజు నూతనంగా చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షుడిగా ఎద్దుల పూరి కృష్ణ. చిట్యాల మండల అధ్యక్షులుగా జడల చిన్న మల్లయ్య గారు ఎన్నికైనందుకు వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.




"గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పాలనలో సరైన ఆర్థిక దూరదృష్టి, ఉపాధి కల్పన మరియు విద్యా రంగ అభివృద్ధిపై తగిన ప్రాధాన్యత లేకపోవడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. పెరుగుతున్న అప్పులు, యువతకు ఉపాధి అవకాశాల కొరత, విద్యార్థుల భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితి దేశ ప్రజలను ఆందోళనకు గురిచేస్తున్నాయి. దేశ అభివృద్ధికి అవసరమైన సమగ్ర ప్రణాళికలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందనే భావన ప్రజల్లో బలపడుతోంది. భవిష్యత్ తరాలకు మెరుగైన విద్య, ఉపాధి, ఆర్థిక భద్రత కల్పించే బాధ్యతను కేంద్ర ప్రభుత్వం విస్మరించడం విచారకరం."

-- హెచ్.ఆర్. మోహన్
అధికార ప్రతినిధి, కాంగ్రెస్ పార్టీ



యూత్ కాంగ్రెస్ దేవరకొండ మండల అధ్యక్షులు ముకురోజు రాజు గారి ఆధ్వర్యంలో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు శ్రీ మారుపాకుల సురేష్ గౌడ్ గారికి శాలువాతో సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు మూడవత్ సాగర్ నాయక్, పులిజాల వెంకటయ్య,దుబ్బ చరణ్, కొర్ర మహేందేర్, రేగటి వంశీ, జెల్లల విష్ణు,జరుపుల రతన్, పిరాటి సైదులు గౌడ్, గొడుగు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమంలో ధైర్యానికి ప్రతీక,

సినీ రంగంలో లేడీ సూపర్ స్టార్, లేడి అమితాబ్, తెలంగాణ ఫైర్ బ్రాండ్
ప్రజా సేవలో నిబద్ధతకు నిదర్శనం.
తెలంగాణ శాసన మండలి సభ్యురాలు శ్రీమతి విజయశాంతి గారి జన్మదిన సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు (తోరూర్ మాజీ సర్పంచ్) శ్రీమతి శ్రీ పెదగాని కళావతి సోమన్న దంపతులు మరియు తొర్రూర్ మాజీ సర్పంచ్ చాపల బాపురెడ్డి అనిత దంపతులు





ఈ రోజు ఎస్.ఐ.ఆర్ అంశంపై ఎంపీలు,ఎమ్మెల్యేలు,పార్లమెంట్ ఇంచార్జ్‌లు,ఎంపీ,ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్‌లతో నిర్వహించిన జూమ్ సమావేశంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు..ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు,పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారు,ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ గారు,ఏఐసీసీ కార్యదర్శి శ్రీ సచిన్ సావంత్ గారు ఎస్.ఐ.ఆర్ అంశంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు..

## పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర సదస్సు గోడపత్రిక ఆవిష్కరణ

**నల్లగొండ, జూన్ 24 (అన్వేషనేత్రం ప్రతినిధి ):**

ఈ నెల 26న హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ స్వకులశాలి సమాజ భవనంలో నిర్వహించనున్న తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల రాష్ట్ర సదస్సు సందర్భంగా గోడపత్రికను నల్లగొండ-- సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు బుధవారం నల్లగొండలో ఆవిష్కరించారు. జిల్లా కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సదస్సు విశేషాలను వివరించారు. రాష్ట్ర సదస్సులో తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ఉద్యోగుల సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలు, భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించనున్నట్లు తెలిపారు. నల్లగొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన పద్మశాలి ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యేశాల విశ్వకుమార్‌తో పాటు జిల్లా కమిటీ సభ్యులు పున్న వేణు, ఆనందపు సత్యనారాయణ, గంజి నవీన్‌కుమార్, గంజి వెంకన్న, దొంత దామోదర్, దునుకు జగదీశ్వర్, పగిడిమర్రి శివకుమార్, చిలుకూరి గోవర్ధన్ పాల్గొన్నారు.






నకిరేకల్ పట్టణానికి చెందిన జోర్రిగల గంగ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి.,నార్కెట్పల్లి మండలం ఏపి లింగోటం గ్రామానికి చెందిన గట్టిగుండ్ల రవి సోదరుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.,ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..





RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# ఆట



# హర్షిత్ రాణా రీ-ఎంట్రీ..!?

ఇండియా ఫాస్ట్ బౌలర్ హర్షిత్ రాణాకు సంబంధించిన ఒక బిగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. అఫ్గానిస్తాన్‌తో శనివారం చెన్నైలో జరగబోయే లాస్ట్ వన్డే మ్యాచ్ కోసం అతన్ని ఇండియన్ క్రికెట్ టీమ్ స్క్వాడ్‌లోకి సెలెక్ట్ చేశారు. త్రీ-మ్యాచ్ వన్డే సిరీస్‌లో ఫస్ట్ రెండు మ్యాచ్‌లు గెలిచిన ఇండియా ఆల్రెడీ 2-0 తో సిరీస్ కైవసం చేసుకుంది. ఇప్పుడు క్లీన్‌స్వీప్ టార్గెట్‌గా పెట్టుకున్న కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఆర్మీకి హర్షిత్ రాణా రాక మరింత బలాన్ని ఇచ్చింది. టీ20 వరల్డ్ కప్ 2026 కు ముందు ముంబైలో సౌతాఫ్రికాతో జరిగిన వార్మప్ మ్యాచ్ టైమ్‌లో హర్షిత్ మోకాలి గాయానికి గురయ్యాడు. దీంతో ఆ మెగా టోర్నమెంట్‌తో పాటు కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఐపీఎల్ కు కూడా కంప్లీట్‌గా దూరమయ్యాడు. గాయం తర్వాత హర్షిత్ రాణా చాలా రోజులు క్రికెట్‌కు దూరంగా ఉండాల్సి వచ్చింది. బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (జశీజు) లో చేరిన హర్షిత్, అక్కడ తన రిహాబిలిటేషన్‌ను సక్సెస్ ఫుల్ గా కంప్లీట్ చేసుకున్నాడు. పూర్తి ఫిట్‌నెస్ సాధించిన తర్వాత చెన్నై వేదికగా అఫ్గానిస్తాన్‌తో జరిగే మ్యాచ్ కోసం టీమ్‌తో జాయిన్ అయ్యాడు. "బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ పూర్తి చేసుకున్న హర్షిత్ రాణా చెన్నైలో వన్డే స్క్వాడ్‌తో కలిశాడు" అని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా ఒక మీడియా రిలీజ్ లో స్పష్టం చేశారు. 24 ఏళ్ల హర్షిత్ రాణా ఇండియా తరఫున ఇప్పటివరకు 14 వన్డేలు ఆడి 27.38 యావరేజ్, 6.21 ఎకానమీ రేట్‌తో 16 వికెట్లు పడగొట్టాడు. ఈ ఏడాది జనవరిలో న్యూజిలాండ్‌తో జరిగిన హోమ్ టీ20ఐ సిరీస్‌లో అతను లాస్ట్ టైమ్ ఇండియా జెర్సీలో కనిపించాడు. అయితే గాయం నుంచి కోలుకున్న వెంటనే అతనికి సెలెక్టర్లు వరుస ఛాన్సులు ఇస్తున్నారు. అఫ్గాన్ మ్యాచ్‌తో పాటు రాబోయే ఐర్లాండ్, ఇంగ్లాండ్ టూర్లలో ఆడే ఇండియా స్క్వాడ్‌లో కూడా హర్షిత్‌కు ప్లేస్ దక్కింది. ఈ రెండు టూర్లలో ఇండియా మొత్తం ఏడు టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న హర్షిత్ రాణా చేపాక్ పిచ్‌పై ఎలాంటి ఇంపాక్ట్ చూపిస్తాడనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. సిరీస్ ఆల్రెడీ ఇండియా సొంతం అవ్వడంతో లాస్ట్ వన్డేలో బెంచ్ ప్లేయర్లకు ఛాన్స్ ఇచ్చే యోచనలో మేనేజ్మెంట్ ఉంది. చెన్నై మ్యాచ్ కోసం బీసీసీఐ అనౌన్స్ చేసిన అప్‌డేటెడ్ స్క్వాడ్ చూస్తే.. శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ, ప్రిన్స్ యాదవ్, గుర్నూర్ బ్రార్, హర్ష్ దూబే, యశస్వి జైస్వాల్, హర్షిత్ రాణా ఉన్నారు. స్పిన్‌కు సపోర్ట్ చేసే చెన్నై పిచ్‌పై అఫ్గాన్‌ను క్లీన్‌స్వీప్ చేసి సిరీస్‌ను పర్ఫెక్ట్‌గా ముగించాలని టీమిండియా ప్లాన్ చేస్తోంది.





# సౌత్‌కొరియాపై మెక్సికో గ్రాండ్ విక్టరీ

2026 ఫిఫా ప్రపంచకప్?లో మెక్సికో వరుసగా రెండో విజయం నమోదు చేసింది. గ్రూప్ ఏ లో భాగంగా తాజాగా గ్వాడలజారాలో స్టేడియంలో దక్షిణ కొరియాతో జరిగిన మ్యాచ్?లో మెక్సికో 1-0 తేడాతో నెగ్గింది. 50వ నిమిషంలో గోల్ సాధించిన రోమో మెక్సికో జట్టులో హీరోగా నిలిచాడు. తాజా విజయంతో ఈ ఫిఫా వరల్డ్?కప్?లో రౌండ్ ఆఫ్ 32కు అర్హత సాధించిన తొలి జట్టుగా మెక్సికో నిలిచింది. ఈ వరల్డ్?కప్?లో అత్యుత్తమ జట్లైన మెక్సికో-దక్షిణ కొరియా మ్యాచ్? అనుకున్నట్లే హోరాహోరీగా సాగింది. రెండు పటిష్ఠమైన జట్ల మధ్య పోరు అభిమానులకు కిక్ ఇచ్చింది. తొలి అర్ధభాగం హోరాహోరీగా సాగింది. బంతిని మెక్సికోనే ఎక్కువగా నియంత్రించింది. ప్రత్యర్థిపై దాడి చేయడానికి ప్రయత్నించింది.

# టోర్నీ మొత్తానికి దూరమైన శ్రేయాంక పాటిల్

మహిళల టీ20 ప్రపంచకప్ 2026 టోర్నీలో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. జట్టు ప్రధాన స్పిన్నర్ శ్రేయాంక పాటిల్ చీలమండ గాయంతో ఈ టోర్నీ మొత్తానికి దూరమైంది. ఆమె స్థానంలో ప్రేమా రావత్‌ను జట్టులోకి తీసుకున్నారు. నెదర్లాండ్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో బంతిని అడ్డుకునే ప్రయత్నంలో శ్రేయాంక పాటిల్ కుడి చీలమండకు తీవ్ర గాయమైంది. తీవ్ర నొప్పితో బాధపడిన ఆమె కనీసం నడవలేకపోవడంతో స్ట్రెచర్ సాయంతో స్టేడియం బయటకు తీసుకెళ్లారు. హుటాహుటిన ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే ఈ టెస్ట్‌ల్లో ఆమె చీలమండ స్నాయువు చిరిగిపోయినట్లు తేలింది. ఫలితంగా ఆమె ఈ టోర్నీ మొత్తానికి దూరమైంది. ఈ విషయాన్ని ధ్రువీకరిస్తూ ఐసీసీ ప్రకటనను విడుదల చేసింది. 'ఐసీసీ మహిళల టీ20 ప్రపంచకప్ 2026 'ఈవెంట్ టెక్నికల్ కమిటీ' భారత జట్టులో శ్రేయాంక పాటిల్ స్థానాన్ని ప్రేమ రావత్‌తో భర్తీ చేయడానికి ఆమోదం తెలిపింది. బుధవారం నెదర్లాండ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు శ్రేయాంక కుడి మడమకు గాయం కావడంతో ఆమె ఈ టోర్నీ నుంచి తప్పుకుంది. ఈ నేపథ్యంలో ఆమె స్థానంలో రావత్‌ను జట్టులోకి తీసుకున్నారు.' అని ఐసీసీ తన అధికారిక ప్రకటనలో పేర్కొంది. గతంలో చేతి వేలికి ఫ్రాక్చర్ కావడం వల్ల 2024 ప్రపంచకప్‌కు దూరమైన 23 ఏళ్ల శ్రేయాంక పాటిల్.. ఇప్పటి వరకు 24 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 29 వికెట్లు తీసింది. శ్రేయాంక పాటిల్ స్థానంలో జట్టులోకి వచ్చిన ప్రేమా రావత్.. ఉత్తరాఖండ్‌కు చెందిన ఒక లెగ్ స్పిన్నర్. వుమెన్స్ ప్రీమియర్ లీగ్‌లో ఆర్‌సీబీకి ప్రాతినిథ్యం వహిస్తుంది.

RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గొల్ల రమేష్ తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



# ప్రేక్షకుల దృక్కోణం మారింది

## అందుకే జాగ్రత్తలు తీసుకుంటున్నా: సాయిదుర్గా తేజ్

సాయి దుర్గా తేజ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'సంబరాల ఏటిగట్టు'. రోహిత్.కె.పి దర్శకత్వంలో రానుంది. ఈ సినిమా విడుదల ఆలస్యం కావడంపై గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల చర్చలు నడుస్తున్నాయి. తాజాగా ఈ ఆలస్యంపై సాయి దుర్గా తేజ్ స్పందించారు. సినిమాల ఎంపికలో తాను ఎందుకు ఇంత సమయం అవసరమవుతోందో వివరించారు. ప్రస్తుతం ప్రేక్షకులు ఓటీటీల్లో ఎన్నో సినిమాలు, వెబ్‌సిరీస్‌లు వీక్షిస్తున్నట్లు తెలిపారు. అన్ని జానర్‌లలోని కంటెంట్ గురించి ఎన్నో విషయాలు నేర్చుకుంటున్నట్లు చెప్పారు. ప్రేక్షకుల ఆలోచనల్లో మార్పు వచ్చిందని అందుకే తన సినిమాల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వాళ్లను మెప్పించాలంటే కథల ఎంపికలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించక తప్పదన్నారు. అందుకే కాస్త సమయం పడుతోందని స్పష్టం చేశారు. ఈ సినిమా కోసం తన సర్వస్వం ధారపోస్తూ... శాయశక్తులా శ్రమిస్తున్నట్లు గతంలో సాయి దుర్గా తేజ్ తెలిపారు. దర్శకుడు రోహిత్ విజన్ అందరికీ నచ్చేలా ఉంటుందన్నారు. మంచి బృందంతో కలిసి చేస్తున్న ఈ సినిమా తన కెరీర్‌లో ఒక అద్భుతంలా నిలిచిపోతుందని చెప్పారు.





# కలెక్షన్లలో మా ఇంటి బంగారం దూకుడు

స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటించిన 'మా ఇంటి బంగారం' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. దాదాపు మూడు సంవత్సరాల విరామం తర్వాత సమంత నుంచి వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకుల నుంచి విశేష ఆదరణ పొందుతూ విజయపథంలో కొనసాగుతోంది. మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకున్న ఈ మూవీ, వీకెండ్‌లో మరింత జోరు చూపించి భారీ కలెక్షన్లను నమోదు చేసింది. సాధారణంగా స్టార్ హీరోల సినిమాలకు కనిపించే స్థాయిలో 'మా ఇంటి బంగారం'కు ప్రేక్షకుల నుంచి స్పందన లభిస్తోంది. మొదటి రోజు మంచి ఓపెనింగ్స్ సాధించిన ఈ చిత్రం, శనివారం, ఆదివారం రోజుల్లో మరింత మెరుగైన వసూళ్లను రాబట్టింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, కేవలం మూడు రోజుల్లోనే మా ఇంటి బంగారం సినిమా ఇండియా వైడ్ నెట్ కలెక్షన్లలో రూ. 23.10 కోట్ల మార్కును దాటేసింది. ఈ మూడు రోజుల్లో సినిమా సాధించిన మొత్తం ఇండియా గ్రాస్ కలెక్షన్లు రూ. 26.69 కోట్లకు చేరాయి. సమంతకు ఉన్న క్రేజ్ కారణంగా ఈ చిత్రానికి తెలుగు రాష్ట్రాల్లోభారీ స్పందన లభించింది. కేవలం తెలుగు వెర్షన్ నుంచే మూడో రోజు రూ. 9.50 కోట్ల నెట్ కలెక్షన్లు రావడం విశేషం. కుటుంబ ప్రేక్షకులు, మహిళలు, యువత ఈ చిత్రానికి పెద్ద ఎత్తున థియేటర్లకు రావడంతో అనేక ప్రాంతాల్లో హౌస్‌ఫుల్ బోర్డులు కనిపించాయి. ముఖ్యంగా మౌత్ టాక్ సినిమాకు అతిపెద్ద బలంగా మారింది. సినిమా చూసిన ప్రేక్షకులు సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలను పంచుకోవడం, కుటుంబంతో కలిసి చూడదగిన చిత్రంగా ప్రశంసించడం వల్ల వసూళ్లు రోజురోజుకూ పెరుగుతున్నాయి. తెలుగు చిత్ర పరిశ్రమలో లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు భారీ ఓపెనింగ్స్ సాధించడం అరుదుగా కనిపిస్తుంది. అయితే 'మా ఇంటి బంగారం' ఆ రికార్డులను తిరగరాస్తూ, సమంత స్టార్‌డమ్‌కు మరోసారి నిదర్శనంగా నిలిచింది. సినిమాలో సమంత నటన, ఎమోషనల్ సన్నివేశాలు, యాక్షన్ ఎపిసోడ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి.

# అనిల్ రావిపూడి మూవీలో ఛాన్స్ అంటూ ప్రకటనలు

ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీలోక్రేజ్ ఉన్న దర్శకుల్లో అనిల్ రావిపూడి ఒకరు. ఆయన మూవీలో నటించేందుకు ఎంతో మంది ఆసక్తి చూపుతారు. దీన్నే అదనుగా తీసుకుని కొంతమంది సరికొత్త మోసానికి తెరలేపారు. ఈ విషయం కాస్తా చిత్ర నిర్మాణ సంస్థ దృష్టికి వెళ్లడంతో అవన్నీ ఫేక్ అంటూ ప్రకటన ఇవ్వాల్సి వచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. వెంకటేశ్, కల్యాణ్‌రామ్ కథానాయకులుగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఓ మూవీ రూపొందుతున్నది. కీర్తి సురేశ్, కృతిశెట్టి కథానాయికలు. ఇటీవల పూజా కార్యక్రమాలతో ఈ మూవీ మొదలైంది. అంతేకాదు, 'రాయల సీమ నేపథ్యం' అంటూ ప్రచారాన్ని కూడా అనిల్ రావిపూడి వినూత్నంగా ప్రారంభించారు. ఈ క్రమంలో ఇందులో నటించే అవకాశం ఇప్పిస్తామంటూ కొంతమంది సామాజిక మాధ్యమాల వేదికగా ప్రకటనలు ఇవ్వడం మొదలు పెట్టారు. దీంతో అవన్నీ ఫేక్

అంటూ నిర్మాణ సంస్థ ÷న్ స్క్రీన్స్ తెలిపింది. మా సినిమా పేరుతో ఒక నకిలీ కాస్టింగ్ కాల్ సోషల్ మీడియా, ఇతర మాధ్యమాల ద్వారా ప్రచారం అవుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఆ కాస్టింగ్ కాల్‌కు, మా చిత్ర బృందానికి ఎలాంటి సంబంధం లేదు. దయచేసి అలాంటి మోసపూరిత ప్రకటనలను నమ్మొద్దు. మా సినిమా తరఫున కాస్టింగ్ పేరుతో సంప్రదిస్తున్న వ్యక్తులకు మీ వ్యక్తిగత వివరాలు, ఫొటోలు, పత్రాలు లేదా డబ్బు ఇవ్వవద్దని విజ్ఞప్తి. మా చిత్రానికి సంబంధించిన ఏవైనా అధికారిక కాస్టింగ్ ప్రకటనలు ఉంటే, అవి కేవలం మా అధికారిక, ధ్రువీకరించిన సోషల్ మీడియా ఖాతాల ద్వారానే ప్రకటిస్తాం. జాగ్రత్తగా ఉండండి. మోసగాళ్ల వలలో పడొద్దని హెచ్చరించారు.

Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434